# దైవికేతరులైన రాజుల పరిపాలన

**పాఠ్యోద్దేశం:** దాదాపు వెయ్యేండ్లు ఇశ్రాయేలీయులు దైవికేతర రాజుల (non- divine kings) పాలన క్రింద పనిచేసినను, వారి ద్వారా దేవుని యొక్క ఉద్దేశ్యములు ఎట్లు నేరవేర్చ బడినవో చూపుట.

## ఉపోద్ఘాతము

*యోహాను చెరపట్టబడిన తరువాత యేసు- కాలము సంపూర్ణమైయున్నది. దేవుని రాజ్యము సమీపించియున్నది మారుమనస్సు పొంది సువార్త నమ్ముడని చెప్పుచు దేవుని సువార్త ప్రకటించుచు, గలిలయకు వచ్చెను.* *మార్కు 1:14,15*

మెస్సీయవచ్చి రాజుగా తన పరిపాలన ప్రారంభించుటకు ముందు ఏ కాలములు లేక విషయములు సంపూర్ణము కావలసిన అవసరమున్నది? యేసును ఈ లోకము లోనికి రప్పించుటకు ముందు దేవుడు చేయగోరిన దానిని గ్రహించుటకు సహాయపడు కొన్ని సంగతులపై ఈ పాఠములో మన దృష్టిని మరల్చగోరెదము. 1 & 2 సమూయేలు గ్రంథములు, 1 & 2 రాజులు గ్రంథములు, 1 & 2 దినవృత్తాం తముల గ్రంథములు, ఎజ్రా, నెహెమ్యాల గ్రంథముల నుండి మనము చర్చించబోవు విషయములు తీసుకొనబడును.

ఒక భౌతిక జనాంగమునందు మానవ విశేషకమైన తన రాజ్యము (man dimension of His kingdom)ను భూమి మీద కలిగి యుండుటకు దేవుడు ఉద్దేశించెనని ముందు పాఠములలో మనము నేర్చుకొనియుంటిమి. ఇస్సాకు మరియు యాకోబుల వలన కలిగిన అబ్రాహాము సంతానమే ఆ రాజ్య పౌరులు. వీరి సంతానము అవిశ్వాసులైనప్పుడు ధర్మశాస్త్రమును చేర్చి దేవుడు తన సంకల్పముతో ముందుకు సాగిపోయెనని కూడ మనము చూచియుంటిమి. ఇశ్రాయేలీయులు కనానులోస్థిర పడగా వారి సంతానము ద్వారా దేవుడు తన సంకల్పమును నెరవేర్చుటకు ఆరంభించి యుండెనని గత పాఠములో చూచియుంటిమి. చివరి న్యాయాధిపతిగా సమూయేలు దేవునికిని ఇశ్రాయేలీయులకును సేవచేసి యుండెను (1 సమూ. 7:15). ఆయన ప్రవక్తకుండిన అధికారముతో కూడ సేవచేసెను (1 సమూ. 3:20). అప్పటి నుండి గడచిన సంవత్సరములన్నిటిలో ప్రవక్తల ద్వారా దేవుడు ఇశ్రాయేలీయులకు సందేశములను అందించెను. ఏలయనగా, వారు తమ పాపముల యొక్క సుదీర్ఘమైన పట్టికకు మరియొక పాపమును చేర్చుటకు సిద్ధముగా ఉండిరి (1 సమూ. 12:19). మానవుడైన రాజు కావలెనని కోరి, వారు దేవునినే తమ రాజుగా తృణీకరించిరి. ఈ క్రింది లేఖనము ప్రకారము, ఇశ్రాయేలీయులలో అత్యధికులు తనను తిరస్కరించు నట్లు దేవుడు గమనించెను.

*అందుకు యెహోవా సమూయేలునకు సెలవిచ్చినదేమనగా --- జనులు నీతో చెప్పిన మాటలన్నిటి ప్రకారము జరిగింపుము వారు నిన్ను విసర్జింపలేదు గానీ తమ్మును ఏలకుండ నన్నే విసర్జించి యున్నారు.* *1 సమూ. 8:7*

## పాఠము

మానవ ఆలోచన ప్రకారముగా, ఇశ్రాయేలీయులు తమరాజుగా దేవుని తృణీక రించిన పిమ్మట దేవుడు నిశ్చయముగా వారియొద్దనుండి మళ్ళుకొని యుండెడివాడే. అయితే, ఆయన ఆలాగు చేయలేదు. ఏలయనగా, వారితో ఇంకను, **సంపూర్తి చేయబడని కార్యమును** ఆయన కలిగియున్నాడు. మెస్సీయను కనుబరచుటకు ఆయన సిద్ధపడియుండువరకు అబ్రాహామునకును, అతని సంతానమునకును చేసిన వాగ్దానమునకు దేవుడు కట్టుబడియుండెను. ఈ మధ్యకాలములో లోకము ఎదుట తన నామమునుంచుటకు సాధనముగా భౌతికమైన ఇశ్రాయేలీయులను ఆయన వినియోగించుకొనెను. దయచేసి క్రింది లేఖనములను గమనించుడి.

*యెహోవా మిమ్మును తనకు జనముగా చేసికొనుటకు ఇష్టము కలిగియున్నాడు తన ఘనమైన నామము నిమిత్తము తన జనులను ఆయన విడనాడడు.* *1 సమూ. 12:22*

*అప్పుడు లోకమందున్న జనులందరును యెహోవాయే దేవుడనియు, ఆయన తప్ప మరి ఏ దేవుడును లేడనియు తెలిసికొందురు.* *1 రాజులు 8:60*

ఒకే ఒక ఉద్దేశ్యము కొరకు దేవుడు మానవుల నందరిని సృజించెనని మనము మరువరాదు. శాశ్వతముగా మనము దేవుని కుమారులుగా ఉండవలసియున్నది. చరిత్రలో ఇశ్రాయేలీయులు **దైవికేతరుడైన** తమ మొదటిరాజును పొందిన సమయ మందు ప్రపంచ జనాభాలో అధిక భాగము దేవుని సంకల్పము విషయములో నశించి పోయిరి (ఎఫెసీ. 2:12). అన్య జనాంగములకు తన మహిమను కనబరచు కొనుటకు దేవుడు సంకల్పించిన యొకమార్గము, దేవుడు రాజైయున్న మహిమాన్వితమైన ఇశ్రాయేలు జనాంగమే. ఒక జనాంగమును గూర్చి సాధారణముగా మనము ఆలోచించు రీతిలో గాక ఇశ్రాయేలు జనాంగము నిజముగా యొక కుటుంబమువలె పనిచేయ వలసియుండెను. ఇశ్రాయేలీయుల పాపములను బట్టి తన ఉద్దేశ్యములను నెర వేర్చుకొనుట దేవునికి కష్టతరమైనది. ఆయినను, దేవునియొక్క ప్రేమ, సహనములు ప్రబల మాయెను "యెహోవాయే దేవుడ"ని అనేకులు తెలిసికొనిరి.

మొదటి రాజైన సౌలు కీర్తి ప్రతిష్టలు (credentials) "సకల జనుల మార్యాద చొప్పన" తమకును రాజు కావలెనని కోరిన ప్రజల యొక్క ఉద్దేశ్యములకు అను గుణముగానే యున్నవి. భాగ్యవంతమైనదై ఖ్యాతివహించిన కుటుంబములో నుండి ఆజానుబాహుడును, సుందరుడును అగు రాజును దేవుడు ఇశ్రాయేలీయులకు అను గ్రహించెను (1 సమూ. 9:1, 2). సంఘ ప్రభుత్వము

కొరకైన యేసు పథకముతో తృప్తి చెందని నేటి క్రైస్తవులనేకుల వలెనే ఇశ్రాయేలు ప్రజలు కూడ తప్పక తలంచి యుండవచ్చును. పరలోకమందు యేసు రాజుగా ఉండి పరిపాలించుట సంఘ ప్రభుత్వము కొరకైన దేవుని సంకల్పమైయున్నది. ప్రతి స్థానిక సంఘములో కంటికి కనుపించు ఏకైక నాయకత్వము, ఇద్దరు లేక అంతకంటే ఎక్కువ మంది (plurality) పెద్దలు. ఇశ్రాయేలీయులకు వలె చాలమందికి ఈ విధానము నాయకత్వమును గూర్చిన తమభావనకు తృప్తిని కలిగించుటలేదు. తమ్మును ఏలుటకు గౌరవనీయమైన ఒక పురుషునిగానీ, స్త్రీని గానీ కావలెనని వారు కొరుచున్నారు. కాబట్టి, తమ్మును నడిపించుటకు ఒకనిని సంపాదించుకొని తమ నాయకులను తండ్రియనియు, (Father) రెవరెండు (Reverened) అనియు పిలుచుకొనుచున్నారు. విశ్వాసములో బలహీనులై దేవుని మహిమలో తమ్మును తాము చూడలేక పోయినప్పుడు మానవులు మనుష్యుల వలన ఘనతను కోరుదురు. కొరింథీ సంఘము ఈ సమస్యను కలిగియున్నది (1 కొరింథీ. 3:4-7). ఈ క్రింది లేఖనములో యేసుక్రీస్తు కూడా ఇదే విషయమును చెప్పుచున్నట్లు గ్రహించగలము.

> *అద్వితీయ దేవునివలన వచ్చు మెప్పును కోరక యొకని వలన ఒకడు మెప్పు పొందుచున్న మీరు ఏలాగు నమ్మగలరు?* — *యోహాను 5:44*

**సకల జనుల మర్యాద చొప్పున తమకు రాజు కావలెనని ఇశ్రాయేలీయులు కోరిరి** (1 సమూ. 8:19,20). ఇతర జనాంగముల యెదట గొప్పగా అగుపించవలెనని వారు ఆశించిరి. మరింత పటిష్టముగా వారు వ్యవస్థీకరింప (organized) బడిన యెడల, ఒక జాతిగా మరింత బాగుగా పనిచేయగలమని వారు తప్పక భావించి యుండిరనుట నిస్సందేహము. దీనివలన సమస్య ఏదనగా దైవీక నాయకత్వము వలన కలుగు మేళ్ళను అది ఎక్కువగా తగ్గించి (curtailed) వేసెను. "సౌలును రాజుగా చేసినందుకు నేను సంతాపపడుచున్నా"నని దేవుడు చెప్పిన మాట వినుటకు ఎంతోకాలము పట్టలేదు (1 సమూ. 15:11). నేడు సంఘమును ఒక్కడే పైవిచారణ (oversee) చేయుటను దేవుడు ఎందుకు కోరుకొనుట లేదో సౌలు బాగుగా రూఢిపరచు (demostrate) చున్నాడు. తన సొంత అధికారమునుబట్టి ఉప్పొంగి సౌలు దేవునిపై తిరుగుబాటు చేసెను (1 సమూ. 13:13; 15:7-23; 16:14).

దేవుడు సౌలును తొలగించి ఆ స్థానములో దావీదు నుంచెను. కాని, దేవుడీ మారు ప్రజలు కోరిన దానిని బట్టిగాక వారి అవసరతను బట్టియే రాజునునియమించెను. దావీదు యొక్క భౌతిక లక్షణములకు గాక ఆత్మీయగుణగణము (attri-butes)లకు దేవుడు ఎక్కువ ప్రాధాన్యత నిచ్చెను (1 సమూ. 16:7). దేవుని సంకల్ప మంతటిలో దావీదు తన పాత్రను సరిగా గ్రహించెను. తనయొక్క శక్తికి ఆధారము దేవుడేనని దావీదు ఎరిగియుండెను (1 సమూ. 17:37). అలాగే, భక్తిహీన జనాంగ ములపై ఇశ్రాయేలీయులకు దేవుడు ఎందుకు అధికారమిచ్చెనో అదియును దావీదు గ్రహించెను. ఇశ్రాయేలీయులమధ్య "దేవుడున్నాడని లోకములోనివారందరు తెలిసికొందురు" అని అతడు పలికెను (1 సమూ. 17:46). దావీదు పాలించిన కాలములో ఇశ్రాయేలు భూభాగములను దేవుడు బహుగ విస్తరింపచేయగలిగి, నిబంధన మందసమును యెరూషలేములోనికి తెప్పించెను (2 సమూ. 6:17; 7:1).

> *దావీదు ఇశ్రాయేలీయులందరి మీద రాజై తన జనుల నందరిని నీతి న్యాయములను బట్టి యేలుచుండెను.* — *2 సమూ. 8:15*

తీవ్రమైన కొన్ని తప్పిదములు దావీదు చేసియుండినను, అతడు **దేవుని హృద యానుసారుడైన వ్యక్తిగా** కనుగొనబడెను (అపో. కార్య. 13:22). దావీదు పేరు రాజులతో ముఖ్యముగా మనరాజైన యేసుక్రీస్తుతో అతి సన్నిహితముగా సంబంధింప చేయబడెను. "అబ్రాహాము కుమారుడగు దావీదు కుమారుడైన యేసుక్రీస్తు వంశావళి" అని వ్రాయబడిన మాటలతో మన క్రొత్తనిబంధన ప్రారంభమగుచున్నది (మత్తయి 1:1). దావీదుకు దేవుడు చేసిన వాగ్దానములను ఈ లేఖనము నెరవేర్చును (కీర్తన 89:35-37; అపో. కార్య. 2:29-36). దావీదు మరణము ఆసన్నము కాగా దేవుడు దావీదు కిచ్చుటకు ఈ క్రింది సందేశమును ప్రవక్తయైన నాతానుకు అందించెను. దావీదు సంతానము ద్వారా యేసుక్రీస్తు స్త్రీకి జన్మించునని దేవుని వాగ్దానమాయెను.

> *నీ మట్టుకు నీ సంతానమును నీ రాజ్యమును నిత్యము స్థిరమగును, నీ సింహాసనము నిత్యము స్థిరపరచబడును అనెను.* — *2 సమూ. 7:16*

దావీదు మరణించిన తరువాత తన రాజ్యముపై రాజుగా దేవుడు దావీదు కుమారుడైన సొలొమోనును అభిషేకించెను (1 దిన. 28:5). సొలొమోను పరిపాలించిన కాలములో మహోన్నతమైన (magnificient) రాజ్యమును స్థాపించుటకు దేవునికి సాధ్యమాయెను (1 రాజులు 10:7). దేవుని సార్వభౌమాధికారమును ఇశ్రాయేలీయులు అలక్ష్యము చేయకయుండిన యెడల వారి కీర్తి శిఖరములను పరికించుట మరెంత ఆశ్చర్యకరముగా నుండునోగదా! ఈ కాలములో దేవుడు కూడా లోకము ఎదుట గొప్ప కార్యములు చేయగలిగియుండెను. ఏలయనగా, సొలొమోనుకు ఆయన గొప్ప జ్ఞానమును దయచేసెను. ఈ క్రింది విషయములను దేవుడు సొలొమోను పట్టాభిషేక సమయమందు సొలొమోనుతో పలికెను.

> *నీవు ఈలాగున అడిగినందున నీ మనవి ఆలకించుచున్నాను బుద్ధి వివేకములు గల హృదయము నీకిచ్చుచున్నాను పూర్వీకులలో నీవంటివాడు ఒకడునులేడు, ఇకమీదట నీవంటివాడొకడును ఉండడు, మరియు నీవు ఐశ్వర్యమును ఘనతను ఇమ్మని అడుగకపోయినను నేను వాటిని కూడా నీకిచ్చుచున్నాను అందువలన నీ దినము లన్నిటను రాజులలో నీవంటివాడొకడైనను నుండడు.* — *1 రాజులు 3:12,13*

యెరూషలేమునందు **యెహోవా మందిరమును** సొలొమోను కట్టుట ప్రారంభించి నప్పటికి ఇశ్రాయేలీయులు ఐగుప్తును విడిచి నాలుగువందల ఎనుబది సంవత్స రములు గడిచిపోయినవి (1 రాజులు 6:1). ఏడు సంవత్సరములు గడిచిన పిమ్మట దేవాలయములోని అతిపరిశుద్ధ స్థలములోనికి నిబంధన మందసము తేబడినది (1 రాజులు 6:38; 8:4). దేవుడు కోరినట్టుగానే ఆయనకు ఆరాధన సమర్పించ బడుచుండెను (1 రాజులు 8:62).

*అతనితో ఈలాగు సెలవిచ్చెను నా సముఖమందు నీవు చేసిన ప్రార్థన విన్నపములను నేను అంగీకరించితిని, నా నామమును అక్కడ సదాకాలము ఉంచుటకు నీవు కట్టించిన యీ మందిరమును పరిశుద్ధ పరచియున్నాను, నా దృష్టియు నా మనస్సును ఎల్లప్పుడు అక్కడ ఉండును.*

*1 రాజులు 9:3*

సొలొమోను అనేక గొప్పగొప్ప ఇతర కట్టడములను నిర్మించి, ఇశ్రాయేలీయు లందరూ క్షేమముగా జీవించునట్లు ఆర్థిక సంపత్తిని అభివృద్ధి చేసెను.

*అయితే యూదావారును ఇశ్రాయేలువారును సముద్రపు దరినున్న యిసుక రేణు వులంత విస్తార సమూహమై తినుచు త్రాగుచు సంభ్రమ పడుచునుండిరి. 1 రాజులు 4:20*

*సొలొమోను దినములన్నిటను ఇశ్రాయేలువారేమి యూదావారేమి దాను మొదలుకొని బెయేర్షెబా వరకును తమతమ ద్రాక్షచెట్ల క్రిందను అంజూరపు చెట్ల క్రిందను నిర్భయముగా నివసించుచుండిరి. 1 రాజులు 4:25*

**ఇశ్రాయేలీయుల ద్వారా తన మహిమను లోకమున కంతటికిని చూపింపగోరి దేవుడు** సొలొమోను పరిపాలనలో తన ఉద్దేశ్యములను నిజముగా నెరవేర్చుకొనియుండెను. దేవుడు విశ్వాసులను దీవించునని లోకము నేర్చుకొనినది. ఆలాగుననే దేవుని ఉగ్రత అవిశ్వాసులపై నుండునని కూడ వారు ప్రత్యక్షముగా చూచిరి. ఇశ్రాయేలీ యుల చరిత్రను మనమింకను పరిశీలించుచు తదుపరి పాఠములో ఈ విషయమును ఋజువు చేయుదము. ఇశ్రాయేలీయుల మహిమ లోకమునకు ఎట్లు బయలుపరచ బడినదో ఆలాగుననే ఆమె అవిశ్వాసురాలైన యెడల పాడుపడిన స్థితియు (desolation) లేక (విడువబడుట) బయలుపరచబడునని దేవుడు వారిని హెచ్చరించి యుండెను. ఇశ్రాయేలీయుల ద్వారా దేవుని నీతియు, ఉగ్రతయు లోకమునకు తెలుపబడెను. దేవుడు వారిని ఇట్లు హెచ్చరించెను.

*నేను ఇశ్రాయేలీయులకిచ్చిన యీ దేశములో వారిని ఉండనియ్యక వారిని నిర్మూలము చేసి, నా నామమునకు నేను పరిశుద్ధపరచిన యీ మందిరమును నా సముఖము లోనుండి కొట్టివేసెదను ఇశ్రాయేలీయులు సర్వజనులలో చెదరిపోయి సామెతగాను హేళనగాను చేయబడుదురు.*

*1 రాజులు 9:7*

సొలొమోను అన్య స్త్రీలైన చాలమందిని మోహించి ఇశ్రాయేలు దేశములోనికి వారి దేవతలను తెప్పించెను (1 రాజులు 11:1-8). సొలమోను పాలన అంతమునకు రాక పూర్వము చాలా కాలము ముందు నుండే అతని రాజ్యమును తగ్గించుట దేవుడు ప్రారంభించియుండెను (1 రాజులు 11:14,23,26). సొలొమోను మరణించిన వెంటనే ఇశ్రాయేలు పన్నెండు గోత్రముల వారు రెండుగా విడిపోయిరి (1 రాజులు 12:19). యెరూషలేమును రాజధానిగా చేసుకొనిన దక్షిణ భాగము యూదారాజ్యమని పేరు వహించినది. సొలొమోను కుమారుడైన రెహబాము యూదా రాజ్యమునకు మొట్టమొదటి రాజు (1 రాజులు 12:1-24). ఉత్తర భూభాగముననున్నవారు ఇశ్రాయేలు అను పేరునే నిలుపుకొని దావీదు కుటుంబమునకు చెందనివాడైన యరొబామును తమకు రాజుగా చేసుకొనిరి (1 రాజులు 12:25-33). **ఆయన అతి త్వరలోనే బయలు దేవత అను బంగారుదూడను పూజించునట్లు ఇశ్రాయేలువారిని నడిపించెను. అవిధేయత, విగ్రహారాధన మరియు యుద్ధము అను వీటి మిశ్రమమే ఇశ్రాయేలు చరిత్ర యొక్క తుల నాత్మకము** (balance of the story).

ఏలీయా హస్తము చేత దేవుడు బయలు ప్రవక్తలను చాలామందిని హతము చేసెను (1 రాజులు 18:36-39). దేవుని ప్రవక్తయైన ఏలీయాకు ఇశ్రాయేలు దేశమందు వర్షముపై అధికారమియ్యబడెను (1 రాజులు 17:1; యాకోబు 5:17). అబ్రాహాము, ఇస్సాకు, యాకోబులతో తాను చేసిన నిబంధనలను బట్టి దేవుడు ఇశ్రాయేలీయులకు కృప చూపించెను (1 రాజులు 13:23). కాని, పది గోత్రముల విషయములో దేవునికిక నేమియు ప్రయోజనము లేని సమయము ఏతెంచెను.

*కాబట్టి యెహోవా ఇశ్రాయేలు వారియందు బహుగా కోపగించి, తన సముఖములో నుండి వారిని వెళ్ళగొట్టెను గనుక యూదా గోత్రముగాక మరి యేగోత్రమును శేషించి యుండలేదు.*

*2 రాజులు 17:18*

సొలొమోను పరిపాలన అంతములోనే దేవుడు మెస్సీయను ఎందుకు పంప లేదు? గలతీయ సంఘములకు పౌలు చెప్పిన దానిని బట్టి కాలమింకను సంపూర్ణము కాకుండెను (గలతీ. 4:4). లోకము దేవుని మహిమకు సాక్షులుగనుండుట ఎంత ముఖ్యమో, యూదా - ఇశ్రాయేలు అవిధేయ తకు హేతువైన దేవుని ఉగ్రతకును సాక్షులుగనుండుట అంతే ముఖ్యము కాబోలు!

లోకము ఎదుట యెరూషలేము అనతికాలములోనే నిందింపబడినది. సొలొమోను మరణించిన ఐదు సంవత్సరములకే దేవుని ఆలయమును ఐగుప్తీయులు దోచుకొనిరని నమ్ముట బహుకష్టముగానున్నది (1 రాజులు 14:25,26). వీటన్నిటి తెరవెనుక **దేవుని హస్తముండి** దుర్మార్గులపై ఉగ్రత కుమ్మరించును, నీతి మంతులకు బహుమానమిచ్చుచుండుట మనము చూడగలము. అన్య జనాంగములపై తన ఉగ్రతను కుమ్మరించుటకు ఇశ్రాయేలు వారిని, యూదావారిని

దేవుడు వాడుకొనెను (2 రాజులు 13:18,19). మరియు చెడు చేసినపుడు వారిపై కూడ ఉగ్రతను కుమ్మరించెను.

ఇశ్రాయేలు వారిని అష్షూరువారికి అప్పగించిన తరువాత ఇంకొక నూరు సంవత్సరములు దేవుడు యూదావారితో పనిచేసియుండెను. ఆయన ఈ కాలమందు అనేక అద్భుతములు చేసెను. ఒకమారు అష్షూరీయులు ఒక్కరాత్రిలోనే యెరూషలేమును ముట్టడించగా దేవుడు లక్షా ఎనుబదివేలమంది అష్షూరు దండు వారిని సంహరించెను (2 రాజులు 19:35). ఇంకొక పదిహేను సంవత్సరములు జీవించుటకు హిజ్కియాకు సూచనగా దేవుడు నీడను పదిమెట్లు వెనుకకు నడిపించెను. యెషయా మరియు ఇతర ప్రవక్తలును ఈ కాలమందు ప్రజలను హెచ్చరిస్తూ దేవుని కొరకు పనిచేసిరి. అయినను, యూదాను కూడ దేవుడిక సహించలేని సమయము ఆసన్నమాయెను.

మనష్షేయొక్క ఏబదియైదు సంవత్సముల దుష్పరిపాలన అనంతరము **ఒకడు పాత్రను బోర్లించినట్లు దేవుడు యెరూషలేమును తుడిచివేయుదునని** ప్రకటించెను (2 రాజులు 21:13). దేవుని ఉగ్రత రాబోవుచున్నదని ఈ క్రింది లేఖనము సూచనగా నున్నది.

> *కావున ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా సెలవిచ్చునదేమనగా వినువాని రెండు చెవులు గింగురు మనునంత కీడు యెరూషలేము మీదికిని యూదా వారి మీదికిని రప్పించుచు నేను షోమ్రోనును కొలిచిన నూలును, అహాబు కుటుంబికులను సరి చూచిన మట్టపు గుండును యెరూషలేముమీద సాగలాగాదును ఒకడు పళ్లెమును తుడుచునప్పుడు దాని బోర్లించి తుడుచునట్లు నేను యెరూషలేమును తుడిచి వేసెదను. 2 రాజులు 21:12,13*

> *మరియు బబులోనురాజైన నెబుకద్నెజరు ఏలుబడిలో పందొమ్మిదవ సంవత్సరమందు అయిదవ నెల యేడవ దినమున రాజదేహసంరక్షకులకు అధిపతియు బబులోనురాజు సేవకుడునగు నెబూజరదాను యెరూషలేమునకు వచ్చి యెహోవా మందిరమును రాజనగరును యెరూషలేము నందున్న యిండ్లన్నిటిని గొప్పవారి యిండ్లన్నిటిని అగ్నిచేత కాల్పించెను. 2 రాజులు 25:8,9*

డెబ్బది సంవత్సరములు గడిచిన పిదప దేవుని ప్రజలు **యెరూషలేమునకు తిరిగి** వచ్చిరని ఎజ్రా, నెహెమ్యాలు చెప్పుచున్నారు. చెరకాలమందు ఇశ్రాయేలీయులు కొన్ని పాఠములు నేర్చుకొనిరని మనము చూడగలము. అన్యజనులతో సంబంధములందుకొని, వారి వివాహములను మిశ్రితతము చేయరాదని వారు నేర్చుకొనుట వాటిలో ఒక పాఠము. ఈ సమస్యను పరిష్కరించుటకు నెహెమ్యా ఈ క్రింది విధానమును అనుసరించెను.

> *అంతట నేను వారితో వాదించి వారిని శపించి కొదరిని కొట్టి వారి తనవెండ్రుకలను పెరికివేసి మీరు వారి కుమారులకు మీ కుమార్తెలను ఇయ్యకయు, మీ కుమారు లకైనను మీకైనను వారి కుమార్తెలను పుచ్చుకొనకయు ఉండవలెనని వారిచేత దేవుని పేరట ప్రమాణము చేయించి. నెహెమ్యా. 13:25*

ఇశ్రాయేలీయులు **దేవాలయమును తిరిగి నిర్మించి** పట్టణము చుట్టు గోడను నిర్మించిరి కాని, బలమైన రాజ్యముగా వారు ఎన్నటికిని తిరిగి రూపొందలేక పోయిరి. తిరిగి అధికారము పొందుటకై వారు నేడు ప్రయాసపడుచున్నట్లు మనము చూస్తున్నాము. అయితే, వారి దేశములో వారి ఉనికిని మాత్రము ఇతరులకు తెలుపుకొన గలిగియుండిరి. మెస్సీయను గూర్చిన అనేక ప్రవచనములు నెరవేరుటకు ముందే ఇదంతయు జరుగవలసి యుండెను. **దేవుడెందుకు ఆ కాలమందే మెస్సీయను పంపి యుండలేదు?** కాలమింకను సంపూర్ణము కాలేదని మరల మనము నిర్ధారించవలసి యున్నది. అయితే, నేడు దేవుడు ఎట్లు తెరవెనుక నుండి పని చేయుచున్నాడో అట్లే తన ఉద్దేశ్యములను నెరవేర్చుకొనుటకు ఇదంతయు జరిగించెనని నమ్ముచున్నాము.

## చర్చ కోసం ప్రశ్నలు

1. ఇశ్రాయేలు జనాంగము కొరకైన దేవుని ఉద్దేశ్యములు కొన్ని ఏవి?
2. వేరొక రాజు కావలెనని కోరిన ఇశ్రాయేలీయుల సమస్యకును, నేడు మత సంబంధులలో కొందరి సమస్యకునుగల సారూప్యమేమి?
3. సౌలును తొలగించి దావీదును రాజుగా ఎంచుకొనుటలో దేవుడు కనుబరచిన భేదమేమి?
4. ఇశ్రాయేలీయులతో దేవుని లక్ష్యము నెరవేర్చబడుటకు దావీదు ఏమి సాధించెను?
5. దావీదుకు చేయబడిన దేవుని చివరి వాగ్దానమును ఏది నెరవేర్చినది?
6. ఇశ్రాయేలీయులు ఒకవేళ విశ్వాసులైయుండిన యెడల దేవుని జనాంగమును గూర్చిన నీ దృక్పథమేమి?
7. దేవుని ఉద్దేశ్యములను సాధించిన సొలొమోను పాలనలోని ఘనకార్యములను వరుసగా వ్రాయుము.
8. ఇశ్రాయేలీయులతో దేవుని వ్యవహారములకు సంబంధించిన చరిత్రలో మనము నేర్చుకొనగలుగు కొన్ని పాఠములేవి?
9. సొలొమోను రాజ్యము పతనమైన పిమ్మట మెస్సీయను దేవుడెందుకు పంపలేదు?
10. ఇశ్రాయేలీయులను అణచివేయుటకు దేవుడు చేసిన కొన్ని కార్యములేవి?
11. 2 రాజులు 21:12,13 వివరించుము.
12. ఇశ్రాయేలీయుల బబులోను చెర ముగియునప్పటికి వారు నేర్చుకొనని యొక పాఠమేమి?